రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 105. హరిహరసుతుడే అద్వైతమని

ప॥ హరిహర సుతుడే అద్వైతమని - భక్తిని కొలువర ఓరన్నా

ఐహిక చింతలు దూరం చేసి - ఇరుముడి దాల్చర ఓరన్నా ॥హరి॥

చ॥1 ఆచరణీయం శీతలస్నానం - దైవార్పణం ఏకభుక్తము

తుది సంయమనం బ్రహ్మచర్యము - మండల దీక్షగ సాగాలన్నా ॥హరి॥

చ॥2 అష్టాదశముల అధిరోహణం - పంచభూతముల సాకారం, పరమాకారం

త్రిగుణ పరావిద్య రూపం - పదునెట్టాం పడి ఎక్కాలన్నా ॥హరి॥

చ॥3 గురుస్వామి నీ తోడునీడ - అడుగు అడుగునా భ్రమలే వీడ

మకరజ్యోతి దర్శించిన చాలు - మరి ఇక జన్మము లేదన్నా ॥హరి॥